# విజయవాడ నగర ట్రాఫిక్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.15-10-2019.**

## స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనచోదకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ అధికారులు

## *"ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్ " వలన జరిగే అనర్థాలపై లఘు చిత్రాల ప్రదర్శన*

విజయవాడ నగరంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకొని రోడ్లను ప్రమాద రహిత మరియు సురక్షిత ప్రయాణానికి అనువుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ నేపధ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.డి. తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి శ్రీ టి.వి.నాగరాజు గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిధ కూడళ్ళ నందు ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది ది.14.10.2019న స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్, స్నేక్, జిగ్‌జాగ్ డ్రైవింగ్, అతివేగం మరియు ప్రమాదకర డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆపోసిట్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నో హెల్మెట్ డ్రైవింగ్ తదితర ట్రాఫిక్ ఉల్లంఘనలపై తనిఖీలు నిర్వహించి మోటారు వాహనాల చట్టప్రకారం 541 కేసులు నమోదు చేయడంతో పాటు రూ.73,000/- జరిమానా విధించి ఆయా వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

అనంతరం తనిఖీల్లో కేసులు నమోదు చేసిన 50 మందికి ది.15.10.2019న బందర్‌రోడ్డు నందున్న శ్రీ కె.ఎస్.వ్యాస్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వలన కలిగే అనర్థాల గురించి వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ నందు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లు శ్రీ శివశంకర్ మరియు శ్రీ రావి సురేష్ రెడ్డి గార్లు వాహనచోదకులకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్సు కలిగా ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. త్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించి, వాహన చోదకులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సురెన్సు తప్పని సరిగా ఉండాలని, తమ వాహనాన్ని మైనర్‌లకు ఇవ్వరాదని, ఒక వేళ మైనర్‌లకు తమ వాహనాన్ని ఇచ్చిన సమయంలో ఏదైనా ప్రమాదం జరిగిన వాహన యజమానిపై చట్టంప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని, కావున విధిగా వాహన దారులు ట్రాఫిక్ నియమాలను పాటించి ఎటువంటి రోడ్డు ప్రమాదాల భారిని పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్ ప్రమాదములు జరగకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించారు.

ఈ కౌన్సిలింగ్‌లో ప్రత్యేకంగా **"ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్"** గురించి అవగాహన కల్పిస్తూ, ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్ కారణంగా అనేక అనార్థాలు జరుగుతున్నాయని, ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్ వలన అనేక మంది రోడ్డు ప్రమాదాలకు గురైై గాయాలపాలవడం లేదా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని. యువత బైకును నడుపు సమయంలో ట్రిపుల డ్రైవింగ్ చేయుట ఒక ఫేషన్‌గా మారిందని దీనివలన రోడ్డు ప్రమాదాల భారినపడి తమ విలువలైన ప్రాణాలో కోల్పొగున్నారని మరియు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన డ్రైవింగ్‌పై దృష్టిమరులుతుందని, అత్యవసర సమయాల్లో కూడా డ్రైవింగ్ చేసే సమయంలో ఫోన్ వస్తే వాహనాన్ని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రక్కన నిలిపి మాట్లాడాలన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్ కారణంగా తమకుతాము హాని చేసుకోవడమే కాకుండా ఎదుటి వారికి కూడా హాని కలిగిస్తున్నారని పేర్కొన్నారు. కాబటి ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తగా వాహనాలను నడిపి సురక్షితంగా తమ గమ్మస్థానాలకు చేరుకోవాలని వారికి తెలియజేసి, ట్రిపుల్ డ్రైవింగ్ మరియు సెల్‌ఫోన్ డ్రైవింగ్ కారణంగా జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలతో కూడిన లఘు చిత్రాలను వారికి చూపించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా కౌన్సిలింగ్‌కు హాజరైన కొంత మంది తల్లిదండ్రులు మాట్లాడుతూ....తమకు మోటారు వాహన చట్టాలపై అవగాహన లేకపోవడంతో వారికి ఉన్నటువంటి మోటారు బైక్‌లను వారి మైనర్ పిల్లలకు ఇవ్వడం జరుగుతుందని, ఈ కౌన్సిలింగ్ ద్వారా మైనర్‌లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులను (వాహనదారుడు) బాధ్యులను చేస్తూ విధించే చట్టాల గురించి తెలుసుకోవడం జరిగిందని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడ్డ వారికి, ఈ విధంగా కౌన్సిలింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు మరియు ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతను తెలియజేయడం మంచి పరిణామమని భవిష్యత్తులో ఇటువంటివి పునావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లు శ్రీ శివశంకర్, శ్రీ రావి సురేష్ రెడ్డి గారు మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనల వలన కలిగే అనర్థాల గురించి వివరించి అవగాహన కలిగించడం జరిగింది.

---xx---